# పాఠకులారా
# బహు పరాక్!



గోవిందరాజు సీతాదేవి

"ఏమండీ! ఏమండోయ్, ఎవరు లోపల?"

వాకిట్లోనించి బిగ్గరగా కేక విని పించింది బుజ్జిగాడి బామ్మకి. ఓ గంట నించీ — 'సినీమాకి వెళ్ళాలి. రెండు రూపాయ లివ్వు' అంటూ బుజ్జిగాడు బామ్మ దగ్గర గారాం పోతూన్నాడు. ఆవిడకి సినీమాలంటే పెద్దకోపం. అందులోనూ ముద్దుల మనవడు ఆ సినీమా ప్రభావంలో పడి ఎక్కడ పాడైపోతాడో అని ఆవిడ భయం. నిజం చెప్పాలంటే ఇప్పటికే సగం పాడైపోయినట్లు కనిపిస్తున్నాడు మన వడు. ఎందుకంటే అప్పుడే వీడికి చదువులో శ్రద్ధ పోయింది. కనకనే— "నీకు సినీమాకి చస్తే ఒక్క పైస ఇవ్వను. అన లీ వెధవ సినీమాలే మనకి పనికిరావు అన్నారు గాంధీగారు వెనకటికి ఎప్పుడో" అని ఖచ్చితంగా చెప్పి అవతల "తలుపూ!" అంటూ అరుస్తూన్నవాళ్ళు ఎవరబ్బా అనుకుంటూనే వీధి వాకిట్లోకి బయలుదేరింది. మనవరాలు మాధవి బి. ఎ. రెండో ఏడు వెలిగిస్తూన్నా, అస్తమానం సినీమా పుస్తకాలు ముందేసుకుని రేడియోలో హిందీ పాటలూ, క్రికెట్ స్కోరూ వింటూ తన్మయురాలై ఇల్లు ఏ దొంగాడొచ్చి దోచుకుపోతున్నా గమనించే స్థితిలో ఉండదని కోపం బామ్మగారికి. ఈ ఇద్దరే కాక ప్రభాకరం అని ఇంకో మనవ డున్నాడు. అతను బి. కాం. ఫైనల్ ఇయర్ చదువుతూన్నాడు. కానీ ఎప్పుడు చూసినా నాటకాలూ, వేషాలూ లంటూ క్షణం తీరుబడి ఎరగని అతను వేళకి ఇంటికి అన్నానికి రావటమే అపురూపం. ఈ బాధ్యతారహితులైన పిల్లలని చూస్తూంటే బామ్మకి అరికాలి మంట నెత్తి కెక్కుతూ ఉంటుంది.

'మాయకాలమూ మాయ పిల్లలూ' అనుకుంటుంది. వీళ్ళ చిన్నప్పుడే తల్లి దండ్రులని పోగొట్టుకున్నందువల్ల బామ్మ కంటికి రెప్పలా పెంచి పెద్ద చేసింది. అన్నట్లు బుజ్జి పదో తరగతి చదువుతున్నాడు. బామ్మ దగ్గర తగని గారాబం.

వాకిట్లో నించి మళ్ళీ పిలుపు వినిపిస్తూంటే బామ్మ విసుక్కుంటూ, 'ఈ మాధవికి చెవుల్లో చెట్లు మొలిచినట్లున్నాయి' అనుకుంటూ తలుపు గడియ తీసి, "ఎవరు కావాలి మీకు" అంది ఎదురుగా నిలుచున్న వాళ్ళని చూస్తూ.

పదహారేళ్ళ అమ్మాయి—బుగ్గలూ, చేతులూ ఎవరో కొట్టిన దెబ్బలతో నల్లగా కమిలిపోయి ఉంది. ఆ పిల్ల పమిట నిండుగా కప్పుకుంటూ నించుంది. ఆ అమ్మాయి పక్కన ఓ పాతికేళ్ళ యువకుడు పాంటూ, షర్టూ వేసుకుని చాకులాంటి వాడు అన్నట్లు ఉన్నాడు. అతని పక్కన అరవై ఏళ్ళ ముసలాయన చినుగుల చొక్కా, పాత పంచా కట్టుకుని నిలుచున్నాడు. వీళ్ళం దరినీ చూస్తూ బామ్మ గ్లాస్గో పమిట కొంగుని నెత్తిమీద నించి చెవుల క్రిందుగా సరీగా లాక్కుంటూ మళ్ళీ అడిగింది—"ఎవరు కావాలి?" అని.

"వంశీకృష్ణగారు ఉన్నారా అండీ?" యువకుడు అడిగాడు. అతని మాట చాలా కరుకుగా వినిపిస్తూంది.

"వంశీకృష్ణా! మా ఇంట్లో ఆ పేరున్న వాళ్ళు లేరే" అంది.

వాళ్ళు ముగ్గురూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఇంటి నంబరు వైపు మరోసారి చూసి, "మేం పొరబడ లేదు. ఇదే అడ్రెస్" అన్నాడు ఆ యువకుడు.

"మా ఇంట్లో నాకు తెలియనివా డెవరయ్యా! ఇదిగో, నా మనవరాలు పేరు మాధవి. మనవడి పేరు ప్రభాకరం. చిన్న వెధవ పేరు అదే నేను ముద్దుగా బుజ్జి అంటాను కానీ, వాడి పేరు గోపీ కృష్ణ. నాయనా, ఇంక చాలా?" తలుపులు మూసుకోబోతూన్న బామ్మగారికి నమస్కారం చేస్తున్న యువకుడు —

"చూడండి బామ్మగారూ, నా పేరు శంకరం. ఈ అమ్మాయి సత్యవాణి. ఈమె తండ్రి ఆయన. పేరు వెంక ట్రామయ్యగారు. మేము వంశీకృష్ణని అర్జెంట్‌గా కలుసుకోవాలి" అన్నాడు.

"ఇంతకీ నా మాట అబద్ధమనా నీ ఉద్దేశ్యం?"

"అని అనటం లేదు మేం. కానీ ..."

"చాలా బాగుంది. ఒరే బుజ్జీ! వీళ్ళేమన్నా పిచ్చివాళ్ళు కాదుకదా!" అంటూ వెనక్కి తిరిగి మనవడిని వెతుక్కుంది కానీ, అక్కడ బుజ్జీ లేడు.

మాధవి ఫిలిమ్ ఫేర్ చదవటం అయిపోయి బామ్మ గొంతు పెద్దగా విని అక్కడికి వచ్చింది. అంతా విని, "బామ్మా! నువ్వు లోపలికి వెళ్ళు" అంటూ వాళ్ళని పిలిచి వరండాలో కుర్చీలు చూపించింది, "కూర్చోండి" అంది.

"ఎవరే వంశీకృష్ణ మనింట్లో" అంటూన్న బామ్మని నోరు నొక్కి నంత పనిచేసి, లోపలికి పంపేసింది. తను వచ్చి వాళ్ళ నమస్కారాలు అందుకుని కుర్చీలో కూర్చుంటూ, "మీకు వంశీ కృష్ణతో పనేమిటి, చెప్పండి" అంది సత్యవాణిని పరీక్షగా చూస్తూ.

"అతనితో నేరుగా మాట్లాడాలి." శంకరం త్వరపడుతున్నట్లు అన్నాడు.

"నాకు చెప్పండి."

"అంటే మీరు ... మగపేరు పెట్టుకుని కథలు రాసి వంశీకృష్ణగా చెలామణీ అవుతున్నారా? ఈ వేళా రేపూ రచయిత్రులకే గిరాకీ అను కుంటాను!" సత్యవాణి ముఖం చిట్లిస్తూ అంది.

మాధవి ఈమాటకి గాభరా పడిపోతూ, "నేను కాదు" అనటం తడువుగా— "అయితే, మీతో మాకేం పనిలేదు. ఆయన్ని పిలవండి" అని వెంకట్రామయ్య అన్నాడు.

"ఎందుకూ అంట?"

"ఏమి టమ్మాయీ, మా వరస. మేం ఎంతో దూరం నుంచి రచయితని కలుసుకోవటం కోసం వస్తే మీ బామ్మ ఆ పేరువాడే లేడనీ, మీరు నాకే చెప్పమనీ...ఇదేనా మర్యాద?" శంకరం కాస్త బిగ్గరగానే అంటూంటే మాధవికి ఏం చెప్పాలో తెలియలేదు. "ఇప్పుడే వస్తా" అని లోపలి కెళ్ళి కాఫీ పెట్టమని బామ్మకి చెప్పి, "ఎవరే మగపెళ్ళి వాళ్ళలా లేరూ?" అంటూన్నా జవా బివ్వక, "త్వరగా కాఫీ కలుపు" అని చెప్పి వస్తూంటే ప్రభాకరం వస్తున్నాడు లోపలికి.

వరండాలో కూర్చున్న ముగ్గురూ ఒకేసారి లేచి నమస్కారం చేస్తూంటే అతను తెల్లబోతూ వాళ్ళకి ప్రతి నమస్కారం చేస్తూ, 'ఎవరు వీళ్ళు? కొంపదీసి చందాలకి వచ్చిన బాపతా' అన్నట్లు చెల్లెలి ముఖంలోకి చూశాడు.

"మీరేనా వంశీకృష్ణ గారు?" ముగ్గురూ ఏక కంఠంతో అడిగారు.

"ఓ! అతనికోసమా వచ్చింది? నేను వంశీ కృష్ణని కాను. నా పేరు ప్రభాకర్" అంటూ లోపలికి వచ్చిన అన్నగారి దగ్గరికి వచ్చింది మాధవి.

"వాడినే పంపక పోయావా వాళ్ళ దగ్గరికి?' అన్నట్లు చూశాడు చెల్లెలి వైపు.

"ఖర్మ! వాళ్ళేదో సరదాకి వచ్చినట్లు లేరు. తగువుకి వచ్చినట్లుగా ఎగిరెగిరి పడుతూన్నారు. నాకు భయంగా ఉందిరా, అన్నయ్యా."

"మధ్య నీ కెందుకే భయం నే నుండగా?" ధైర్యం చెప్పాడు ప్రభాకరం.

"ఆ సత్యవాణి ఒళ్ళంతా దెబ్బ లున్నాయి. నాకు భయంగా ఉంది. ఉండు మీ మామయ్యనన్నా రమ్మని ఫోను చేస్తాను. కోర్టు నుంచి ఇంటికి వచ్చే ఉండాలి ఈ పాటికి" అంటూ ఫోను నెంబరు డయల్ చేసి, "హలో, మామయ్యా! నేను మాధవిని మాట్లాడుతున్నాను" అంది.


• • •

లాయరు కృష్ణప్రసాద్ గారు కోర్టు నించి వచ్చి విశ్రాంతి తీసుకుంటూ భార్య అందించిన కాఫీ తాగుతూ ఫోన్ రింగ్ అవుతూంటే రిసీవర్ అందుకుని, "ఎవరూ? మాధవా! ఏమిటమ్మా?" అన్నారు, అప్పటికే వరండాలో వరసగా కూర్చుని నిరీక్షిస్తున్న పార్టీలని చూస్తూ.

"ఏమిటమ్మా, అక్కడ కొంప లంటు కుంటున్నాయా? మరి నే వస్తే ఏం లాభం? ఫైరింజన్‌కి ఫోన్ చెయ్యక. అన్నట్లు ఇంతకీ ఎవరి ఇల్లు అంటు కున్నట్లు? మీ ఇల్లు ఇనప్పెట్టెలా కట్టించిందిగా మీ బామ్మ! ... ఏమిటీ, నీవు చెప్పేది స్తిమితంగా వినాలా? చెప్పు." ఖాళీ కప్పు భార్యకి అందించి కుర్చీ వెనక్కి వాలి సావధానంగా కూర్చున్నారు లాయరుగారు.

"ఏమిటీ? వంశీకృష్ణ కథ రాశాడా! అది పత్రికలో పడిందా! ఇంతకీ ఆ కథ చదివి అభిప్రాయం చెప్పమంటూ నేనిటి కొంపతీసి! నాకు తీరుబడి లేదు కానీ, ఏ వారందో చెప్పు. మీ అత్తయ్య చదివి అమోఘమైన అభిప్రాయం చెబుతుంది. ఏమిటీ! ఈ కథే కొంపమీదికి తెచ్చిందా! ఇంతకీ అసలు ఆ వంశీకృష్ణ ఎవరూ — నువ్వా లేక మీ బామ్మా?" బిగ్గరగా నవ్వా రాయన. ఆఖరికి నవ్వు ఆపి, "మాధవీదేవీ! నా టైము చాలా విలువైంది. కథేదో పడిందంటూ నీవో కథ చెపుతున్నావు. అర్థం కావటం లేదు. సరే, లాభంలేదు గానీ, నేనే వస్తూన్నాను" అని చెప్పి ఫోన్ పెట్టేసి, బట్టలు మార్చుకుని, కారు తీసుకుని బయలు దేరారు లాయరు గారు. కారు వేగంగా వెడుతూంది. దానితోబాటు ఆయన ఆలోచనలూ అలా అలా గతంలోకి వెళ్ళాయి.

తన కాలేజీ రోజుల్లో వంశీకృష్ణ అనే పేరుతో ఎన్నో కథలు వ్రాశాడు. కొన్ని నవలలూ అచ్చు అయాయి. అసలు వంశీకృష్ణ అనే పేరుకే ఎందరో విలువ ఇచ్చేవారు. ఎందరెందరి దగ్గరి నుంచో ఉత్తరాలు వస్తూండేవి! అమ్మా యిలూ, అబ్బాయిలూ, వృద్ధులూ ...ఎందరో మెచ్చుకుంటూ, విమర్శిస్తూ, సలహాలు ఇస్తూ వ్రాస్తూ ఉండేవారు. అయితే, అప్పటికీ ఇప్పటికీ రచన విష యంలో చెప్పాలంటే రచయిత వ్రాసే ప్రతి రచనకీ ప్రయోజనం ఉండితీరా



కళ్యాణ మంటపం

ఫోటో— డి. పుల్లయ్య ( నందిగామ )

అనేదే తన నమ్మకం. ఆ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని సహజత్వానికి దగ్గరగా ఉండేలా ఎన్నెన్నో కథలు వ్రాశాడు.

తరవాత తరవాత బ్రతుకు తెరువు వెతుక్కోవటంలో ఆ ఒడుదుడుకుల్లో ఈ రచనలకి దూరం అయాడు. ఇప్పుడిప్పుడే లాయరుగా ప్రాక్టీసుతో స్థిరత్వాన్ని సంపాదించుకుంటున్నాడు. ఎప్పుడన్నా కాలేజీ రోజులూ, కథలు వ్రాసే రోజులూ గుర్తుకొస్తే 'ఆ రోజులింక మరి రావేమో' అని నిట్టూరుస్తూ కాస్సేపు అశాంతిపడి, తర్వాత మామూలు అయిపోతాడు. తను ఇప్పటికీ కొత్తగా కథలు వ్రాసేవాళ్ళని ప్రోత్సహిస్తూనే ఉంటాడు. సాహిత్యంలో కొత్తదనం కావాలంటే కొత్త కలాలు విరివిగా రావాలి అని లాయరుగారి ఆలోచన. ఆయన అలా వెడుతూ పుల్లారెడ్డి స్వీట్సు షాపు దగ్గర ఆగి ఓ పాకెట్టు తీసుకుని మేనల్లుళ్ళున్న ఇంటి ముందుకి వచ్చి కారు ఆపేసి దిగుతూండగానే మాధవి గబగబా ముందుకి వచ్చింది.

• • •

"మామయ్యా! నీకోసం క్షణక్షణం లెక్కపెట్టుకుంటున్నా. వాళ్ళు వంశీ కనిపిస్తే చావ బాదటానికి వచ్చినట్లు మండిపోతున్నారు" అంటూంటే లాయరుగారు నవ్వి, "మాధవీ! వాళ్ళకి స్వీట్లు పెట్టు. చల్లబడతారు. చూడూ, మీ బామ్మ చేసిన చేగోడీలూ వగైరా ఏమన్నా ఉంటే కూడా పెట్టి కాఫీ ఇచ్చెయమ్మా. నే వాళ్ళతో మాట్లాడుతూ అసలు విషయం ఏమిటో తెలుసుకుంటాను" అంటూ వరండాలోకి వచ్చిన తర్వాత, మాధవి వాళ్ళకి పరిచయం చేసింది, "ఈయన లాయరు కృష్ణప్రసాద్ గారు, మా మామయ్య" అని.

కృష్ణప్రసాద్ ఆ ముగ్గురి నమస్కారాలూ అందుకుని ప్రతినమస్కారం చేస్తూ వాళ్ళని పరిశీలనగా చూశాడు. అమ్మాయి ముఖం కోపంగా ఉన్నా, కళ్ళు బాగున్నాయి. శంకరం కళ్ళలో ఆవేశం పొంగుతూ కనిపించాడు. ఇంక ముసలాయనలో శక్తి కంటే శౌర్యం ఎక్కువ ఉన్నట్లు కనిపిస్తూంది.

"మీరు వంశీకృష్ణగారు కాదుగదా!" చ్రరున లేస్తూ అన్నాడు ముసలాయన.

ఆ అమ్మాయి లాయరుగారి జవాబు వినటానికి రెడీ అవుతూ పమిటి ఇంకాస్త నిండుగా కప్పుకుంది. లాయరుగారు చల్లగా నవ్వారు. వాళ్ళని కూర్చోమని అతి మర్యాదగా చెపుతూ, తనూ కూర్చొని, "నేను వంశీకృష్ణని కాను కానీ, అతనితో మీ పని ఏమిటో అడుగుతూన్నాను. నే నిలా అడగటంలో తప్పు లేదు అనుకుంటాను" అన్నారు.

"తప్పొప్పులు ఎంచటానికి టంఢీ మేం ఇక్కడికి వచ్చిందీ!" అని ముసలాయన గట్టిగా జవాబిస్తూంటే, శంకరం కలగజేసుకుని తమరు ముగ్గురి పేర్లూ చెప్పి, "నాయనా, లాయరుగారూ! మేం రచయితని కలుసుకోవాలని వచ్చాం. మీరందరూ అసలైన వ్యక్తిని చూపక ఏవేవో కబుర్లు చెబుతున్నారు" అన్నాడు.

"శంకరంగారూ! మీరు చెప్పేదేదో సూటిగా, క్లుప్తంగా చెపితే ఆ పైన నేను జవాబిస్తాను. కాస్త నా మాట వినండి."

"మీరేం జవాబిస్తారండీ! అసలు ఈ నాటి రచయితలు బాధ్యత రహితమైన రచనలు చేస్తున్నారని నేను బల్లగుద్ది చెబుతున్నాను. వాళ్ళ తరఫున మీరు చెప్పగలరా జవాబు? ఈ రచయితలు స్త్రీలైతేనేం, పురుషులైతేనేం బెత్తెడు గదుల్లో కూర్చుని బారెడూ మూరెడూ కథలు రాసి పత్రికలకి పంపటమా! అవి అచ్చు కావటమా! అవి మేం చదవటమా. అసలు అర్థంలేని రచనలు చదివి ఈ నాటి సమాజంలోని యువతీ యువకులు ఎలా పాడైపోతున్నారో ఒక్క రచయిత అయినా గుర్తిస్తున్నారా లేక ఆలోచిస్తున్నారా అంట— చెప్పండి?"

శంకరం గొంతు కంచుగంటలా మోగుతూంది.

"మా ప్రశ్నలని పత్రికా సంపాదకులకి పంపవచ్చుగా?" మాధవి భయం భయంగా అంది.

"ఇదేం అన్యాయం అండీ! రాసిన దానికి రచయిత బాధ్యుడు కానీ, సంపాదకుడెందుకు అవుతాడు? అసలు సమాజాన్ని నాశనం చేసేవి సగం సినీమాలూ, సగం కథలూ నవలలూ వగైరా." ముసలాయన ఓపిక తెచ్చుకుని అంటూ ముఖాన్ని తుడుచుకున్నాడు.

"అదిసరే. ఒప్పుకుంటాను. ప్రతి దానిలోనూ మంచీ చెడూ రెండూ ఉంటాయి. ప్రజలు మంచివి తీసుకుని చెడు వదిలేయాలి." మాధవి వాదనలోకి దిగింది.

"చూడండీ! మంచి చెడ్డల నిర్ణయం ప్రజలదే అన్న పరిస్థితి వచ్చిన నాడు మన సమాజం కొత్తరూపాన్ని సంతరించుకుంటుంది. ఆ కాలం త్వరలో వస్తుంది. తప్పక వస్తుంది. కానీ, ఈనాడు రచయితలు బాధ్యతారహితంగా రాస్తున్నారనేది జగమెరిగిన సత్యం. యధార్థానికి దూరంగా కలలలో తేలిపోయే పాత్రలని సృష్టించటమే కానీ, కష్టపడి చెమటోడ్చి పైకొచ్చే వాళ్ళని హీరోలుగా సృష్టిస్తున్నారా! అతితేలిగ్గా కోటీశ్వరుడైపోయే కథానాయకుడు, వెన్నెముక లేని కథానాయిక. వీళ్ళిద్దరూ పడే విరహం. నాన్సెన్స్!"

శంకరం ముఖం కందగడ్డలా అవుతూంటే లాయరుగారు వస్తున్న నవ్వుని బిగపట్టుకుని, "ఇంతకీ మీ రనేది ఏమిటో నాకు సరిగా అర్థం కావటం లేదు. రచయిత బాధ్యతారహితంగా రాస్తున్నాడు అంటారు. అంతేనా?" అన్నారు.

"అక్షరాలా నే ననేది అంతే. చూడండి, లాయరుగారూ, ఆ వంశీకృష్ణ ఓ కథ రాశాడు. ఆ కథ పేరు 'దెబ్బకు తా అమ్మలక్కల ముఠా'. ఆ కథ క్లుప్తంగా చెపుతున్నాను, శ్రద్ధగా వినండి. ఓ ఊళ్ళో అతి సామాన్యులుండే పేట. అక్కడ చాలా కాపురాలకి ఒకే నీళ్ళ కుళాయి. ఎప్పుడు చూసినా ఆ కుళాయి దగ్గర తగువులూ తిట్లూ, గోలా అల్లరీ. ఈ తగువుల్లో ప్రథమ స్థానం వహించే ఒకావె పేరు పాడిబర్రెల పాపాయమ్మ. ఈమె పరమ గయ్యాళి. తనకు కావలిసిన నీళ్ళు అన్నీ పట్టుకునే వరకూ మరెవరినీ ఆ దాపులోకి రానియ్యదు. చెంబుడు నీళ్ళు పట్టుకోనియ్యదు. ఆవిడ ఆ బస్తీకి మకుటం లేని మహారాణి. ఆవిడకి ఎదురు చెప్పగల ధీరులెవరూ లేరా చుట్టుపట్ల. ఈవిడ ఈ కుళాయి దగ్గరేకాక మరెన్నో విషయాల్లో నోరు పెట్టుకుని రాజ్యం ఏలేస్తూ ఉంది. అదలా ఉండగా ఆ పేటలో ఓ ముసలాయనా, ఆయన కూతురూ అద్దెకి దిగారు. ఆ పిల్ల కుళాయి దగర జరిగే అన్యాయం చూసి సహించలేక తెలివిగా అక్కడ కాపురాలున్న

వెలతోపాటు విలువల్ని
పెంచుకొంటున్న జ్యోతి
నెల నెలా మీ కందిస్తుంది
వెలలేని సాహితి
వదవండి!
ఇప్పుడు ప్రతినెలా ఒక నవల

పేజీలు : 176
విడిప్రతి : రు. 3/-

మే నెల నవల
మీ అభిమాన రచయిత్రి
సి. ఆనందారామం
'అజ్ఞాత బంధాలు'

WHEN NATURE FAILS

H New Super eight మరింత ఎత్తు పొడుగు కాగలరు. (2 నుండి 8 అం. వరకు పూచీ)

For Super Heightness

మీరు పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు, పురుషులు కూడ పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. బుడ్డి వెల: 1 కి (20 Tabs) Rs. 4-75 పోస్టేజి అదనం. 3 Phials (60 Tabs) Rs. 11-25. Postage free.

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైనట్లే మీకు అనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగ జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్ల జుట్టును శాశ్వతంగా వేళ్ళనుంచి నల్లబడేట్లు చేస్తుంది. వెల: బుడ్డి 1 కి Rs.4 only. పోస్టేజి అదనం. 3 బుడ్లు Rs. 8-80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగు వేసినట్లుగాని అగుపించదు.

పత్ర : ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయుండి.

M/s. VICTORIA COMMERCIAL COY.,
(A.P.W./4/75) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I)

కొందరిని కూడగట్టుకు ఈ పిడిబ్రెల పాపాయమ్మ రోగం కుదరుస్తుంది. ఆ కొత్తపిల్ల దెబ్బతో ఈ పాపాయమ్మ మాతా అవుతారు. ఇదీ కథ ఈ కథ చదివిన మా సత్యవాణి తమ పక్క వాటాలో కాపురం ఉన్న పాపాయమ్మ లాంటి ఆమెని భరతం పట్టించి బుద్ధి తెప్పిద్దాం అని పైకథలో ప్లాను వేస్తుంది. కానీ, కథలోలాగా కాక ఈ పాపమ్మ ఈ సత్యవాణిని చూసి మండిపోతూ తన తోటి అమ్మలక్కని తోడు తీసుకుని ఈ వాణిని చావగొట్టిన 'ఫో! నీ దిక్కున్న చోట చెప్పుకో' అంది. చూడండి, ఆ కథలోలా చేయటం జరిగే పనేనా? ఇప్పుడు చెప్పండి నిజజీవితంలో చెలామణి కాని రచనలు చేసే హక్కు వీళ్ళ కెవ రిచ్చారు?'' శంకరం గొంతు తడారిపోతూంటే కాసిని నీళ్ళు తాగుతూన్నాడు. ఇంక ముసలాయన అందుకున్నాడు.

''చూడండి, లాయరుగారూ! నా పిల్ల ఇదే సత్యవాణి. చాలా నెమ్మదైంది కానీ, ఈ కథల్లో పడి ఏదో చేద్దాం అని ఇలా చేసి అగౌరవం పాలు అయింది. మేం ఎంత నష్టపడ్డామో చూడండి. అయ్యో! ఇదీ మా పరిస్థితి. దీనికి ఆ రచయిత ఏం జవాబు చెపుతాడో అని అడగటానికి వచ్చాం! ఇప్పుడైనా అతన్ని పిలవండి.''

లాయరుగారు లోలోపల అనుకున్నారు —నిజమే రచయితకి 'బాధ్యత' అనేది తెలియాలి అని. కానీ, మాధవి వాళ్ళ మాటలకి ఒప్పుకోలేదు. పైగా ''రచయితకి మంచిదని భావించింది రాస్తాడు. కానీ, దాని పర్యవసానం ఏమైనా బాధ్యత వహించ వలసిన అవసరం లేదు'' అంది.

''మే మలా అంటే ఒప్పుకోం.'' గట్టిగా అన్నాడు శంకరం.

''ఏం, ఎందుకు ఒప్పుకోరు?'' రెట్టించిలది.

''ఏం, ఎందుకు ఒప్పుకోవాలి! ఈ నాడు సాహిత్యం సమాజానికి 'మేలు'కంటే 'కీడే' ఎక్కువ చేస్తోందండి? మీ రీ మాట కాదనగలరా! అసలు జీవితంలో చలామణీ కాని విషయాలు రాసి కాలక్షేపం కథలు రాసే హక్కు ఎవరిచ్చారు వీళ్ళకి అన్నది నా ప్రశ్న.''

లాయరుగారికి మాటే రాలేదు కాస్సేపు వీళ్ళ ప్రశ్నలకి. క్షణం ఆలోచించి అంతలోనే సర్దుకుని, ''మీ ప్రశ్న సమంజసంగానే ఉంది. అయితే, ఈ ప్రశ్నకి 'జవాబు చెప్పండి' అని నిలదీసే ముందు మీరు దూరం ఆలోచించాలి మరి. అహఁ. కోప పడకండి. నేనూ మీ అభిప్రాయంతో ఏకీభవించే వాడినే కానీ ...'' అని లాయరుగారు క్షణం ఆగారు.

''చెప్పండి.'' శంకరం కుతూహలంగా అడిగాడు.

''అసలీ రచయిత 'బాధ్యత' ఏమిటి అన్నది చాలా చిక్కు ప్రశ్న.''

''రచనా వ్యాసంగం వ్యక్తిగత మైనది కాదు, లాయరుగారూ!''

''నిజమే.''

''కనకనే సమకాలీన సమాజాన్ని చిత్రిస్తూ సమస్యలనే కాక, వాటి పరిష్కారాలనికూడా సూచించ గలిగితేనే రచనలు చేయాలి. లేకుంటే 'కలాలు' అవతల పారేసి కూర్చోవాలి.'' శంకరంలో మళ్ళీ ఆవేశం వచ్చేసింది.

మాధవికి ఒళ్ళు మండింది. ''అన్ని రచనలకీ ప్రయోజనం ఆశించ నక్కర లేదు. కాలక్షేపం కథలుకూడా ప్రయోజనమైనవే అంటాను. మీరు కాదంటారా?''

''నేను చస్తే ఒప్పుకోను.''

''మీరు ఒప్పుకున్నా, లేకున్నా ఈ లాంటివీ కొందరికి కావాలన్నది మాత్రం యథార్థం. అలాంటప్పుడు అసలు అలాంటి కథలూ, నవలలూ రాకూడదు అనే అధికారం ఎవరికుంది?''

లాయరుగారు ఇదీ పోయింటే అన్నట్టుగా శంకరం ముఖంలోకి చూశారు.

శంకరం జవాబు చెప్పబోతూంటే ముసలాయన అతన్ని ''ఆగు'' అంటూ, ''లాయరుగారు మనని పక్క దార్ని పట్టించేశారు. విషయం వారికి వీలుగా తిప్పేసుకుంటూన్నారోయ్, పిచ్చిశంకరం! ఇంక నువ్వు ఆగు, నాయనా! అయ్యో, లాయరుగారూ! మీ కో నమస్కారం, మీ వాదనకి ఒక నమస్కారం. మాకు కావలసిన రచయిత కనిపించ లేదు. కనక మేం వెళ్ళి వస్తాం. మేం వెళ్ళేముందు ఒక్క మాట చెప్పిపోతాం. అయ్యో! ఈ నాడు సామాజిక విలువలు మారిపోతూ ఉన్నాయి. ఈ మార్పు సాహిత్యంలోనూ రావలసిందే. సమకాలీన సమాజాన్ని చిత్రించేప్పుడు పడిపోతూన్న నైతిక విలువలని గుర్తింప చేయవలసిన బాధ్యత ప్రతి రచయితమీదా ఉంది. అసలు సత్యాన్వేషణా దృష్టి రచయితకి అవసరం. అదే సాహిత్యానికి ప్రాణం. ఈ మాటలు ఆ వంశీకృష్ణకి చెప్పి పోదాం అనే ఇంత దూరం వచ్చాను. అతను కనిపించలేదు. పోనీ, వెళ్ళిపోతాను. కానీ, నా మాటలు అతనికి చెప్పండి. అంతేకానీ, 'కాలక్షేపం కథలే రాస్తాం' అనే లాంటి రచయితలకి ఓ నమస్కారం పెట్టి పోతాం. అయ్యో, ఇదీ సంగతి. రండి, శంకరం, వెళ్ళిపోదాం'' అంటూ ఆయన లేచేసరికి లాయరు గారికే కాక మాధవికే ఎందుకో బాధ అనిపించింది.

''అయ్యో! అలా లేవకండి. కొన్ని

టిఫిను తీసుకోవాలి" అని లాయరుగారు అంటూంటే ఆ మాట వినకుండానే వాణి—"నే నా రచయితని చూడందే, మాట్లాడందే చస్తే ఇంటికి రాను" అని మొండిగా అంది. "చచ్చాం!" ముసలాయన ఉసూరుమంటూ కూర్చున్నాడు. 'ఔను. నేనూ అంతే' అన్నట్లు శంకరంకూడా కదల్లేదు. ఇంతలో టిఫిను తెచ్చాడు పనికుర్రాడు. అందరికీ ప్లేట్లు అందించింది మాధవి. "వద్దు వద్దు" అన్నా వదల్లేదు మాధవి. ముసలాయన అయిష్టంగానే ప్లేటు అందుకుని తినటం మొదలెట్టాడు.

మళ్ళీ లాయరుగారు విషయంలోకి వస్తూ, "మాధవీ! రచయితలని వెంటేసుకుని గంట నించీ వాదిస్తున్నావు కదా? మరి ఇప్పటి అర్థం లేని రచనకి 'బాధ్యత' ఎవరిదంటావు?" అన్నారు.

"సంపాదకులది!" టక్కున చెప్పింది వాణి. మాధవి ముఖం గంటుపెట్టుకుని, "కాదు, మంచి సాహిత్యం వెలువడాలంటే పాఠకులదే బాధ్యత" అంది.

"అదేమిటి?" అందరూ ఏక కంఠంతో అడిగారు.

"ఔను. పాఠకులదే 'తీర్పు' అయినప్పుడు కానీ రచయితలు మంచి సాహిత్యాన్ని అందించరు."

కాఫీకూడా తాగేశారు. ముసలాయన లాయరుగారితో—"అయ్యా! ఇప్పుడైనా ఆ మహారచయితని చూపండి. మీ రిచ్చిన స్వీటు ఎందుకో నాకు తెలిసింది. మా ఆవేశం చల్లబరిచారు. ఇంకా ఆలస్యం అమృతం విషం. కనక. . ." అంటూ లేచేసరికి లాయరుగారు కళ్ళతోనే ఏదో మాట్లాడారు మేనగోడలితో. మాధవీ ఏదో జవాబిచ్చింది. అదేమిటో శంకరానికీ, వాణికీ చస్తే అర్థం కాలేదు. కానీ, లాయరుగారు లేచి, "రండి. ఆ గదిలోనే ఉన్నాడు మీ అభిమాన రచయిత" అంటూ పక్క గదిలోకి దారి తీశారు. ఆయన్ని అనుసరించారు మిగతా వారు. శంకరానికీ, వాణికీ అప్పటికే రకరకాల ఊహలు వచ్చేశాయి వంశీకృష్ణ గురించి.

'పక్క గదిలోనే ఉండి బయట ఇంత జరుగుతూన్నా రాలేని పిరికి వెధవా ఆ వంశీకృష్ణ?' అనుకున్నారు. బహుశా కుంటివాడేమో? చక్రాల కుర్చీలో ఉండి ఉంటాడేమో! లేకుంటే అనాకారి కావచ్చు. . .

ఇలా ఆలోచనలు సాగుతూనే ఉన్నాయి. డ్రాయింగు రూములాంటి ఆ గదిలోకి వచ్చి చుట్టూ చూశారు. నాలుగు కుర్చీలూ, ఓ చిన్న టేబిలూ, పిల్లలెవరో చదువుతూ వదిలిన పుస్తకాలూ, పెన్సిళ్ళు, లెక్కల బుక్కులూ వగైరా తప్ప మరేం కనిపించకపోయేసరికి శంకరం గుండె క్షణం గబగబా కొట్టుకుంది. లాయరుగారి వైపు అనుమానంగా చూశాడు. 'కొంపదీసి మా ముగ్గుర్నీ ఈ గదిలో బంధించి తలుపులు బిగించడం కదా' అని. అది గ్రహించిన లాయరుగారు మందహాసం చేస్తూ, "మీకంత నమ్మకం లేకపోతే ఎలాగ! వంశీకృష్ణ అని గొడవ చేసి తీరా అతన్ని చూపిస్తానంటే అలా భయపడిపోతారేం? అడుగో, ఆ కిటికీలో కూర్చున్నాడే అతనే (రచయిత) వంశీకృష్ణ. అసలు పేరు గోపీకృష్ణ. పదో తరగతి చదువుతూన్నాడు. వయస్సు పధ్నాలుగేళ్ళు" అన్నారు.

ముసలాయనా, శంకరం, వాణి కిటికీ వైపు తల తిప్పి చూశారు. తెల్లగా, బొద్దుగా, కాస్త పొట్టిగా ఉన్న వంశీకృష్ణ నీలం నిక్కరూ, తెల్ల ఫుల్‌హాండ్ షర్టు, నెత్తిని క్రికెట్ కాప్ పెట్టుకుని, మొక్కజొన్న పొత్తు పళ్ళతో కొరుక్కు తింటూ కిటికీలో నించి బయటికి చూస్తూ అవతల కనిపించే దృశ్యానికి పరవశుడై పోతూ, గుప్పిట బిగపట్టి హుషారుగా కిటికీ కమ్మికేసి కొట్టి అంతలోనే నెప్పి తెలిసి చేతిని చూసుకుంటూ, తన వెనక అలికిడై వెనక్కి తిరిగి చూసి ఉలిక్కిపడి గభాలున కిటికీలోనించి కిందికి దూకేశాడు. జుట్టు అంతా ముఖాన అడ్డం పడిపోయి ఉంది. అలాగే అక్కడున్న అందరినీ ఒకేసారి చూసేశాడు.

"అయ్యో ఇంత చిన్న అబ్బాయా!" అందరూ ఒకేసారి అన్నారు.

వంశీకృష్ణ వాణివైపు తదేకంగా చూస్తూంటే ఆ అమ్మాయికి అంత క్రితం వరకూ ఉన్న కోపం పోయి మహా ముచ్చట పడి అతని దగ్గరగా వెళ్ళింది.


అసలు ఆ కథ వ్రాసింది ఈ అబ్బాయేనా లేక లాయరుగారు మమ్మల్ని మస్కా వేస్తున్నారా అన్న అనుమానం కలిగినా, బయటికి ఏం చెప్పలేదు శంకరం.

"అరెరె! ఎంత చిత్రం!" అని ముసలాయన నోరు తెరిచేశాడు.

"అరె వంశీకృష్ణా! నీ కథ చదివిన పాఠకులు వీళ్ళు ముగ్గురూ. నిన్ను కలుసుకునేందుకు వచ్చారు." లాయరుగారు అనటంతో వంశీ మరీ సిగ్గు పడిపోతూనే, "నమస్కారం" అన్నాడు అందరినీ చూస్తూ.

'అమ్మయ్య!' మాధవికి కొండంత ధైర్యం వచ్చింది. లేకుంటే తమ్ముడిని కొట్టేస్తారనే భయపడింది ఇంతవరకూ. వాణి మాత్రం వంశీ కూర్చున్న కిటికీ దగ్గరికి వెళ్ళి అవతలికి చూసింది. అక్కడి దృశ్యం అచ్చంగా—"దెబ్బకి తా అమ్మ లక్కల ముతా" కథలో లానే ఉంది.

ఇంతలో ఈ విషయం వంశీ బామ్మకి



దేవాలయ శిల్పం (వేలూరు)
ఫోటో— టి. ఎస్. ఈశ్వరరావు (చిత్తూరు)

తెలిసిపోయి హడావుడిగా వచ్చి, "నాయనా! నా మనవడు పట్టి పిచ్చి వెధవ. మరేం అనకండి. అయినా, నేను ప్రతి రోజూ చెపుతూనే ఉన్నా—'ఒరే బుజ్జీ, ముందు చదువుకోరా. కథలూ, కాకరకాయలూ తరవాత. అసలు కథలు కావాలంటే కాశీమజిలీ కథలెన్నో నే చెప్పలేనూ?' అని నెత్తీ నోరూ కొట్టుకుని చెప్పలేదూ" అంటూనే బుజ్జి చెవి పట్టుకుంటూంటే వాణి తన దెబ్బలని మరిచిపోయి "బామ్మగారూ! అతన్ని వదలండి" అని చెప్పి వంశీని దగ్గరగా తీసుకుని, "అతని కథ తన కెంత నచ్చిందో" చకచకా చెప్పేసింది.


వంశీకృష్ణ ఆ కబుర్లన్నీ వింటూన్నాడే కానీ, అతని దృష్టి మాత్రం వాణి మెడ మీదా, బుగ్గలమీదా తట్లులా తేలిన దెబ్బలమీదే నిలిచిపోయింది. అతని కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతూన్నాయి.

వెళ్ళిపోతూ శంకరం అన్నాడు: "లాయరుగారూ! ఒకే ఒక ప్రశ్న నే అనుకున్న జవాబే మీ రిచ్చారు. కానీ, కాస్త సందేహం. అసలు మంచి కథలు రావాలంటే 'తీర్పు' పాఠకులది కావాలన్నారు కదా? అదెలా జరుగుతుందండీ" అని విలేఖరిలా ప్రశ్నించాడు.

మాధవి తల గోక్కుంది జవాబు ఏం చెపుతాడా అని.

లాయరుగారు నవ్వి, "శంకరంగారూ! ఏం లేదండీ. ఈ నాడు మంచివీ, కానివీ కథలు చెట్టా పట్టా లేసుకుని ప్రజల వద్ద వచ్చి పడుతూన్నాయి. ఇంక అడ్డమైన కథలూ చదివి బాగున్నాయంటూ ఉత్తరాలు రాస్తూ ఉండే ఈ ఉత్తరాల రచయితలు కోకొల్లలుగా ఉన్నంత వరకూ మన సాహిత్యం గుంటపూలు పూస్తూనే ఉంటుంది" అని ప్రభాకర్ వైపు చూసి, "అంతే కదురా. . .?" అనటం తడవుగా—"ఔను" అంటూ అతను తల ఊపాడు.

"అంటే మనకి ఈనాడు సరి అయిన విమర్శకులు లేరు" అన్నారు లాయరుగారు.



నింగి - నేలా

ఫోటో— ఎస్. జి. జాధవ్ (కొల్హాపూర్)

ఈ మాటకి శంకరం గతుక్కుమన్నాడు. వాణీకూడా అతని ముఖంలోకి చూసింది. "కొంప దీసి ఈ ఇద్దరూ ఉత్తరాల రచయితలు కాదు కదా?" తనలో తను అనుకుంటూనే వాళ్ళు వెళ్ళిపోతూంటే అలా చూస్తూ నిలుచున్నారు రాయుడుగారు.

"మావయ్యా! నువ్వు రాకపోతే మరోలా ఉండేది ఇక్కడ ఇప్పుడు!" అంది మాధవి.

"ఏడీ, వంశీ?" అంటూంటే వాళ్ళ బామ్మ—"అప్పే. వాడిని ఇంకకథలు రాయనీయను" అంది. రాయుడుగారు నవ్వి వెళ్ళిపోయారు.

రాత్రి పది గంటల తరవాత ఇంట్లో అందరూ పడుకున్నారన్న నమ్మకం కలిగిన తరవాత, వంశీ సగం రాసిన కథ కాగితాలు బయటికి తీశాడు. అది పూర్తి చేయ్యాలని కూర్చున్నాడు. కానీ, బామ్మ దొంగ నిద్రపోవటం లేదు కదా! అనే అనుమానం నివృత్తి అయినా, చేతిలో కలం కదలటం లేదు. కానీ, సాయంత్రం చూసిన వాణి శరీరం మీది దెబ్బలూ, ఆ అమ్మాయి తనతో ఆ కథ బాగుందని చెప్పటం గుర్తు కొచ్చింది. కలం క్రింద పెట్టి ఆలోచనలో మునిగిపోయాడు వంశీ కృష్ణ.

★